18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 12 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

## తెప్పపై శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారి విహారం



8లో

# సన్నబియ్యం పేరిట భారీ మోసం




**పట్టుకున్నవి గోరంతే.. వెళ్లిపోతున్నవి కొండంత**

**రేషన్ బియ్యం కేజీ రూ.10కి కొని రీసైక్లింగ్**

**బ్రాండెడ్ సన్న బియ్యంగా రంగురంగుల బస్తాల్లోకి**

**కేజీ రూ.60చొప్పున విక్రయం.. మిల్లులు అడ్డాగా దందా**

**కోతల వేళ సిండికేట్‌గా మిల్లర్లు.. సన్నాల ధరలు ధమాల్**

**నాయుడుపేటలో పాలిష్ చేసి మార్కెట్లోకి విడుదల**

**పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న దుకాణాలు**

**నిద్రపోతున్న పౌరసరఫరాల, ఇతర ప్రభుత్వ శాఖలు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

ఎక్కువ సార్లు పాలిష్ చేసి సన్న బియ్యంగా మార్చి రంగు సంచుల్లో నింపి విక్రయిస్తున్నారు. అయినా, పౌర సరఫరాలు, రెవెన్యూ, ఫుడ్ ఇన్స్పెక్టర్ శాఖలు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ముఖ్యంగా ఈరకమైన తతంగం నాయుడు పేట పట్టణంలో అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. వినియోగదారుల నడ్డి విరిచి బహిరంగంగా దోచుకుంటున్నా పట్టించు కోవడం లేదు.

ఆన్‌లైన్ మోసాలు చూశాం.. లింక్ క్లిక్ చేస్తే డబ్బులు పోవడం.. ఓటీపీ చెబితే ఖాతా ఖాళీ కావడం ఇవన్నీ ఇప్పుడు మామూలు మోసాలే. కానీ ఆశతో బతికే మధ్యతరగతి ప్రజలనే లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఈ నయా మోసం తాజాగా నాయుడుపేట పట్టణంలో ట్రెండింగ్‌లో ఉంది. జోరుగా సాగుతోంది. కొందరు కేటుగాళ్లు ఏకంగా బహిరంగంగా మోసాలు సాగిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. మీరు సన్నబియ్యం అనుకుంటూ వండుకుంటున్న బియ్యం అసలు సన్న బియ్యమే కాకపోవచ్చునేమో! ఆ బియ్యం కోసం మీరు నాలుగైదింతల మేర ధర ఎక్కువగా పెట్టి కొని ఉండవచ్చేమో! దొడ్డు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి మీకు సన్న బియ్యంగా అంటగడుతున్నారేమో! ఎందుకంటే వ్యాపారులు, రైస్ మిల్లర్లు కలిసి సన్న బియ్యం పేరుతో వినియోగదారులను నిండా ముంచుతున్నారు. ఈ 'రేషన్ బియ్యం మాఫియా' దందా యథేచ్ఛగా జరుగుతున్నా పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అన్నం ముద్దలు ముద్దలవుతోంది.రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆగడంలేదు. రూపం, దారులు మాత్రమే మారుతున్నాయి. లబ్ధిదారుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ వాటిని సన్నరకాలుగా విక్రయిస్తున్నారు. ఈ తతంగం నాయుడు పేట పట్టణంలో అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. అక్రమార్కులు ప్రజారోగ్యంతో ఆటలాడుతుంటే అధికారులు మామూళ్ల మత్తులో

మిగతా 8లో

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

**కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు**





**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండాలని, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా సైబర్‌మిత్ర నెంబర్ 9121211100 ఫోన్ చేయాలని, లేనియెడల సైబర్ క్రైమ్ పోర్టల్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశంలో కలెక్టర్, ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ సైబర్ నేరాలు అనేవి సమాజంలో వేగంగా విస్తరిస్తున్న విపత్తుగా మారాయి. సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచుకుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఇమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి. ముఖ్యంగా, అసమర్థులైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచు కోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తాయి. అందువల్ల ప్రజలు తమ డేటాను సురక్షితంగా ఉంచుకోవడం, మోసపూరిత మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కి సమాధానం ఇవ్వకుండా ఉండడం, ఆన్‌లైన్ లావాదేవీల్లో జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. ఇతర క్రైంలతో పోలిస్తే సైబర్ క్రైమ్ నేరాలు ప్రతి ఏటా 12 శాతం పెరుగుతున్నాయి. తక్కువ డబ్బు ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ మొత్తం వస్తుందనే ఆశచూపించడం, డబ్బులు కడితే ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసి పలు దఫాలుగా ఎక్కువ నగదు తీసుకోవడం, పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని వాట్సప్ గ్రూప్‌లలో మెసేజ్‌లు పంపించడం, ఇలా చాలా రకాలుగా సైబర్ మోసాలకు లోనవుతున్నారు. అలానే బ్యాంకు లావాదేవిలపై ఓటీపీ నేరాలు, క్యూఆర్‌స్కాన్ ఉపయోగించి లావాదేవీలు ద్వారా కూడా మోసాలు జరుగుతున్నాయి. సులువుగా ఎవరు నగదు ఇవ్వరు సులువుగా డబ్బు వస్తుంది అంటే దాని వెనుక మోసం ఉందని

మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**రీ ఓపెన్‌కి తావు లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికపై కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్‌కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించుప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలన్నారు. అర్జిదారులు వారి సమస్యకు పరిష్కార దిశగా (గ్రీవెన్స్) రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్‌కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసుకోవాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిస్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చ రించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోస్మాండ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

(మొదటిపేజీ తరువాయి)

గ్రహించండి. 100 శాతం రెట్టింపు డబ్బుని పొందండి అంటూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి లింక్ ద్వారా మోసం చేయడం జరుగుతోంది. బలమైన ఆర్థిక సైబర్ మోసాల యంత్రాం గాన్ని సృష్టించడం కొరకు ఎస్ఎంఎస్‌లు, టెలిగ్రామ్ మెసేజింగ్, వాట్సాప్ మెసేజింగ్, వెబ్‌సైట్‌లు, మొబైల్ యాప్‌లు, చెల్లింపు గేట్‌వేలు, యూపీఐ, కంపెనీలు, బ్యాంక్ ఖాతాలు, క్రిప్టోకరెన్సీ మొదలైనవి ఉపయోగించ బడుతున్నాయి. వాట్సప్ బిజినెస్ ఎకౌంటు ఉపయోగించి ఒక సైబర్ నేరగాడు ఒక వ్యక్తిని మోసపూరితమైన బెట్టింగ్ యాప్‌ల వలలో బంధించి లక్షల రూపాయలు కాజేసినాడు. 100 శాతం రెట్టింపు డబ్బులు వస్తాయని ప్రలోభ పెట్టే లింక్ లను ట్విట్టర్ ఎకౌంటులకు పంపడం. ఆ లింక్ ద్వారా వాట్సాప్ బిజినెస్ ఎకౌంటులో జాయిన్ అయి తద్వారా బెట్టింగ్‌కు సంబంధించి యాప్‌లలో జాయిన్ అయ్యి, మోసపూరితమైన మాటలతో డిజిటల్ రూపంలో డబ్బు ఆ వ్యక్తి ఖాతాలో జమ అవుతున్నట్లు నమ్మకం కల్గిస్తూ ఆ యాప్ లో గెలిచిన డబ్బులు ఉన్నట్టు చూపించి దానిని విత్ డ్రా చేసుకోవాలంటే కొంత డబ్బులు జమ చెయ్యాలని చెప్పి, అలా డబ్బులు వేసిన తర్వాత అది నిర్ణీత సమయంలోపు వెయ్యలేదని, దానికి ఫైన్ కట్టాలని మళ్లి డబ్బులు వేయమని చెప్పి ఆశపెట్టి పలు సార్లు డబ్బులు వేయించుకొని ఇలా బాదితుడిని పలు మార్గాలలో ప్రలోభ పెట్టి లక్షల రూపాయల డబ్బును వివిధ రకాల పేమెంట్ విధానాలలో సైబర్ నేరగాడు తన ఖాతాలకు బదలాయించుకొని మోసం చేస్తారు. ఈ విధంగా చిత్తూరు జిల్లాలో కొంత మంది బాదితులు సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో చిక్కి ఇంటిలోనే ఉంటూ లక్షలు సంపాదించవచ్చునని నగదు పోగొట్టుకున్నారు. కావున ఇటువంటి సామాజిక రుగ్మతలకు యువత దూరంగా వుండాలని, తల్లి తండ్రులు పిల్లల ప్రవర్తన, వారి అలవాట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**మహిళలు, యువతులు ఆన్లైన్ స్నేహల పట్ల జాగ్రత్త వహించండి....** సైబర్ నేరస్థులు మీతో స్నేహం చేయడానికి తరచుగా నకిలీ ప్రొఫైల్లను సృష్టిస్తారు. ఫేస్బుక్ స్నేహితుడిని నమ్మకండిని,అసలు అనుమానం రాకుండా వచ్చిన కాల్స్‌కి, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వకుండా ఉండటం మంచిది.

**మీ వ్యక్తిగత వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు...**

ఒకే ఒక్క క్లిక్ మీ డేటాను అపహరించగలదు. ఇ-మెయిల్, ఎస్ఎంఎస్, సోషల్ మీడియాలో వచ్చిన అనుమానాస్పద లింక్స్‌ను క్లిక్ చేయకండి. మీపర్సనల్ డేటాను దొంగాలిస్తారని, మీ పాస్‌వర్డ్ లు భద్రంగా ఉంచుకోండి. వాటిని ఎవరితోనూ పంచుకోవద్దు. ఎప్పటికప్పుడు మీ పాస్‌వర్డ్‌లను మారుస్తూ ఉండండని, యువత పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లు, ఇంటర్నెట్, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లు మొదలైన ఇతర ప్రకటనలకు ఆకర్శితులవుతుంటారని, వారి ఆశను అవకాశంగా తీసుకొని తక్కువ సమయంలో డబ్బు రెట్టింపు అవుతుందని అధిక జీతం లేదా కమీషన్లు లేదా అధిక రాబడి వస్తుందని స్కామర్లు వాగ్దానం చేస్తారని, ప్రకటనలు, ఎస్ఎంఎస్‌ల ద్వారా సాధారణంగా ఒక లింక్ ఉంటుంది. ఇది నేరుగా టెలిగ్రామ్, వాట్సాప్ చాట్‌లో చేరమని వారిని అడుగుతారు. పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరిట విదేశీ నంబర్ల నుండి వచ్చే మోసపూరిత వాట్సప్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**లోన్ యాప్స్‌తో జాగ్రత్త...** లోన్ ఆప్స్ ద్వారా లోన్ తీసుకుంటే మీరు జీవితాంతం బాధపడాల్సి వస్తుంది. మీ స్మార్ట్ ఫోన్ నందు ప్లే స్టోర్ నందు ఫేక్‌లోన్ అఫ్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు, లోన్ యాప్‌లకు మీ ఫోన్‌లోని కెమెరా, కాంటాక్ట్, మీడియా, గ్యాలరీ, లోకేషన్ పర్మిషన్, ఆధార్, ఓటిపిలను ఇవ్వకండని, ఈ పర్మిషన్‌లు అడుగు తున్నారంటే ఆ యాప్ ప్రమాదకరమని గుర్తించండి తద్వారామీ ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారాన్ని, ఫోన్ నెంబర్లను ఫోటోలను ముందుగా దొంగలిస్తారని, వ్యక్తిగత సమాచారం ఆధారంగా మీ ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకు, స్నేహితులకు పంపిస్తామని బ్లాక్ మెయిల్ చేస్తూ ఎక్కువ డబ్బు కోసం వేధిస్తారన్నారు. అటువంటి అపరచితుల వ్యక్తుల నుండి వచ్చే విదేశి నెంబర్ కలిగిన ఫోన్ కాల్స్ ఉదాహరణ 631 4464561764 స్వీకరించవద్దని తెలిపారు.

**డిజిటల్ అరెస్ట్‌కు సంబందించి...** సైబర్ నేరగాళ్ళు మొదటగా మన ఇన్ఫర్మేషన్ ను సోషల్ మీడీయా, డేటాబేస్, వేరే ఏదైనా పద్దతుల నుండి కలెక్ట్ చేసుకుంటారు. సైబర్ క్రైమ్ నేరగాళ్ళు మొదటగా మనకు కాల్ చేసి మీ మీద ఒక పార్సెల్ వేరే దేశంకు బుక్ అయింది అందులో మాదక ద్రవ్యాలు వున్నాయి, అందుకు సంబంధించిన ఎవిడెన్స్ మా దగ్గర వున్నవి మీమీద కేసు రిజిస్టర్ చేయడం జరిగిందని చెప్పుతారు. మనం నమ్మకపోయే సరికి వాళ్ళు వెంటనే మన దగ్గర ప్లేస్టోర్ నుంచి స్కైప్, ఇన్స్టాల్ చేయిస్తారని, సైబర్ నేరగాళ్ళు నేరుగా వీడియో కాల్ చేసి బ్యాక్ గ్రౌండ్ నిజమైన పోలీస్‌లు లాగే నమ్మేలా చేస్తారు. సైబర్ క్రైమ్ నేరగాళ్ళు మీ మీద అరెస్ట్ వారెంట్ వుంది అని మనకు ఫేక్ డాక్యుమెంట్స్ పంపుతారు, అది నిజమే అని మనం నమ్మి మనం వాళ్ళు చెప్పిన విధంగా చేసేలా ప్రేరేపిస్తారు. తరువాత వాళ్ళు కేసు నుండి తప్పించాలంటే, చెప్పిన విధంగా అమౌంట్‌ను వెంటనే వారి అకౌంట్‌కు పంపమని, ఈ విషయంను ఎవరితోను చర్చించవద్దు అని చెప్తారన్నారు.

**సోషల్ మీడియాపై అవగాహన, అప్రమత్తత అవసరం**

ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా కలదని, అంతర్జాలం వాడకంపై యువత, పెద్దలు, పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని, దీనిపై అవగాహన పెంచుకొని ప్రమాదాల భారీన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించేందుకు జిల్లా యంత్రాంగం పోలీసు శాఖ సమన్వయంతో సైబర్ క్రైమ్‌లపై ప్రధానంగా విద్యార్థులకు ఉపాద్యాయుల ద్వారా అవగాహన పెంచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

## నేడే స్వర్ణముఖి నదిలో త్రిశూల స్థానం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం త్రిశూల స్థానం వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్ణముఖి నది ఏటి ఉత్సవం ఏర్పాట్లు దేవస్థానం అధికారులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

## 15న కపిలేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఆలయంలో ఫిబ్రవరి 19 నుండి 28వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఫిబ్రవరి 15న ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయం మొత్తాన్ని, పూజా సామగ్రిని శుద్ధిచేసి సుగంధ ద్రవ్యాలతో ప్రోక్షణం చేస్తారు. ఈ కారణంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సర్వదర్శనం ఉంటుంది.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు...** 19-02-2025 ఉదయం - ధ్వజారోహణం, రాత్రి - హంస వాహనం, 20-02-2025 ఉదయం - సూర్యప్రభ వాహనం, రాత్రి - చంద్రప్రభ వాహనం, 21-02-2025 ఉదయం - భూత వాహనం, రాత్రి - సింహ వాహనం, 22-02-2025 ఉదయం - మకర వాహనం, రాత్రి - శేష వాహనం, 23-02-2025 ఉదయం - తిరుచ్చి ఉత్సవం, రాత్రి - అధికారనంది వాహనం, 24-02-2025 ఉదయం - వ్యాఘ్ర వాహనం, రాత్రి - గజ వాహనం, 25-02-2025 ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి - అశ్వ వాహనం, 26-02-2025 ఉదయం - రథోత్సవం (భోగితేరు), రాత్రి - నందివాహనం, 27-02-2025 ఉదయం - పురుషామృగవాహనం, సాయంత్రం - కల్యాణోత్సవం, రాత్రి - తిరుచ్చి ఉత్సవం, 28-02-2025 ఉదయం - త్రిశూలస్నానం, సాయంత్రం - ధ్వజావరోహణం, రాత్రి - రావణాసుర వాహనం

బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** స్వంత పొలం కలిగిన రైతులందరూ ఎఫ్ఆర్ పి (ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్) నందు తమ పేరును నమోదు చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి నాయక్, మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన మేకనూరు రైతు సేవా కేంద్రం పరిధిలోని మేకనూరు, అయ్యవారి పాలెం గ్రామాలలో రైతు రిజిస్ట్రీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సముక్తంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకూ ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, ప్రతి రైతు సేవాకేంద్రం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమము జరుగుతుందన్నారు. రైతులందరూ తమ ఆధార్ , పట్టాదారు పాసు పుస్తకం మరియు ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్‌ను అందించి నమోదుకు సహకరించాలని తెలిపారు. దీనికి ఫిబ్రవరి 28వ తేదీని చివరి గడువు తేదిగా నిర్ణయించారని కావున ఈలోపు రైతులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. విశిష్ట గుర్తింపుసంఖ్య లేకపోతే పంటల భీమా, పిఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహా రం, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీ వంటివి పొందడం అసాధ్యమన్నారు. కావున రైతులందరూ దీనికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఏఏ గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న కార్తీక్ శివ కుమార్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకుడు కార్తీక్ శివకుమార్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్ధ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలు సత్కరించా రు. ఆలయం వెలుపల కార్తీక్ మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుమారుడు పుట్టిన అనంతరం దర్శనానికి రాలేదని తెలిపారు. కుమారుడితో కలసి శ్రీవారిని దర్శించు కోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నలన్ కుమార స్వామి దర్శకత్వంలో వాతియార్ సినిమాలో కథానాయకుడి పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. మిత్రన్ దర్శకత్వంలో దర్శకత్వంలోనే సర్దార్-2 చేస్తున్నట్లు తెలియజేశారు. ఇక లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో ఖైదీ-2 చేస్తున్నట్లు ప్రకటించారు.






## జగన్ 2.0 కాదు 420

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ 2.0 కాదు 420 అని గూడూరు నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన నాయకులు నయీం అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వేలకోట్ల మైనింగ్ మాఫియా జరిగిందని అనేక రకాల అవినీతికి పాల్పడ్డారని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనయించారని ఆరోపించారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కానీ అలాగే గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ జోలికి వస్తే ఊరుకునేది లేదని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

## యువకుడిని కాపాడిన పోలీసులు



**గూడూరు, మేజర్‌న్యూస్:** మతి స్థిమితం లేక చెరువులో దిగి ప్రమాదకర పరిస్థితిలో ఉన్న యువకుడిని పోలీసులు కాపాడారు. మంగళవారం మధ్యాహ్నం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డిఎస్‌పి గీతా కుమారి ఆదేశాలతో చెరువు దగ్గరికి చేరుకున్న ఒకటవ పట్టణ సబ్‌ఇన్‌స్పెక్టర్ తిరుపతయ్య, సిబ్బంది. ఎట్టకేలకు చెరువులో రెండు రోజులు నుండి ఉన్న మతి స్థిమితం లేని వ్యక్తిని బయటకి తీసి అంబులెన్సులో ప్రభుత్వఆసుపత్రికి తరలిచారు. ఆ వ్యక్తికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులకు నగదు పారితోషికం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి ఉన్నత పాఠశాల నుంచి జంప్ రోప్ చాంపియన్ సిప్‌కు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు నగదు పారితోషికం అందించారు. మంగళవారం రెట్టపల్లి నెలబల్లి హైస్కూల్‌లో నాసిక్‌లో జరిగే జంప్‌రోప్ నేషనల్ ఛాంపియన్షిప్‌కి సెలెక్ట్ అయిన 9 మంది విద్యార్థిని విద్యార్థులకు పారితోషకం అందించి సత్కరించారు. సీనియర్ రొటీరియన్ పెద్దలు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రత్నం చారిటస్ నిర్వాహకులు శ్రీకంటి రామ్మోహన్ రావుపై కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షలపై ఆందోళనతోనే విద్యార్థులు పరారీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల నుంచి పరారైన విద్యార్థినులను సకాలంలో స్పందించి గుర్తించి తల్లదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు. సోమవారం మధ్యాహ్నం గురుకుల పాఠశాల నుంచి తప్పించుకున్న విషయం గురుకుల ప్రిన్సిపల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రెండవ పట్టణ సిఐ శ్రీనివాసులు, ఎస్‌ఐలు సిబ్బంది సకాలంలో స్పందించి సమీపంలోని సిసి కెమెరాల పుటేజ్ ఆదారంగా గుర్తించి తీసుకువచ్చారు. దీనిపై డిఎస్‌పి గీతాకుమారి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరీక్షలపై ఆందోళనతోనే వెళ్లారనిసకాలంలో స్పందించి తీసుకు వచ్చిన తమ సిబ్బందిని అభినందించారు.

## ఎన్టీఆర్ వైద్య సేవలో భాగంగా ఉచితంగా టెనెక్తిప్లేస్ ఇంజక్షన్

### సీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ రూప

**కోట, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ వైద్య సేవలో భాగంగా ప్రభుత్వం గుండె పోటు సంభవించి వారికి టెనెక్తి ప్లేస్ అందుబాటులోకి తెచ్చిందని కోట సామాజిక ఆరోగ్యకేంద్రం వైద్య అధికారి డాక్టర్ రూప పేర్కొన్నారు. డాక్టర్ రూప కోట సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటు నివారణపై మాట్లాడుతూ గుండె పోటు సంభవించిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం ఇచ్చే టెనెక్తి ప్లేస్ కోట సిహెచ్‌సిలో అందబాటులోకి వచ్చిందన్నారు. 45000 ఖరీదు చేసే ఈ ఇంజక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. గుండె పోటు వచ్చిన ఒక గంట వ్యవధిలో ఈ ఇంజక్షన్ ఇవ్వాలన్నారు. గుండె నొప్పి, గుండె దడ, ఎడమవైపు భుజం లాగడం, ఆయాసం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కమిపించునవెంటనే 108కు సమాచారం ఇచ్చి ప్రభుత్వం హాస్పిటల్‌కు చేరుకోవాలన్నారు. తక్షణ చికిత్సతో ప్రాణాలు కాపాడుకోవచన్నారు. అలాగే సర్వజన ఆసుపత్రుల్లో అంజియో ప్లాస్టీ,బైపాస్ సర్జరీ, అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసికోవాలన్నారుఈ కార్యక్రమం లో డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ మాధురి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సేఫ్ రైడ్.. సేఫ్ లైఫ్..

### హెల్మెట్ దరిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన హెల్మెట్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సి.గెహిణి రెడ్డి తెలిపారు. హెల్మెట్ వాడకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం కోసం మంగళవారం తిరుపతిలోని డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ డైరెక్టర్ సి.గెహిణీ రెడ్డి, వెస్ట్ సిఐ రామకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేసి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.స్థానిక అన్నమయ్య కూడలిలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహన చోదకులకు 100 హెల్మెట్లను ఉచితంగా అందచేశారు. డాలర్స్ గ్రూప్ అధినేత డా.సి.దివాకర్ రెడ్డి కుమార్తె సి.గెహిణీ రెడ్డి మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండే తమ ట్రస్ట్, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం హెల్మెట్ ఆవశ్యకతను తెలియజేస్తూ హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఇంట్లో, తండ్రికి ఆడబిడ్డ అంటే ఎక్కువ మక్కువగా ఉంటుంది కాబట్టి, ఉద్యోగ, ఉపాధి రీత్యా బయటకు వెళ్లిన తండ్రి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని కోరుకుంటూ తమ ట్రస్టు ద్వారా ఆడబిడ్డల చేత హెల్మెట్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. తాము చేస్తున్న ఈ ప్రయత్నం ద్వారా ప్రతి ఒక్కరు హెల్మెట్లను ధరించి సురక్షితంగా ప్రయాణం సాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆమె కోరారు.




## మంచి నీటి పథకాల నిర్వహణకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే



**గూడూరు, మేజర్‌న్యూస్:** మంచినీటి పథకాల నిర్వహణ, మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.4.81 కోట్లు మంజూరైనట్లు ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా నిర్వహణకు నోచుకోక మరుగున పడి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లోని మంచినీటి పథకాలకు ఈ నిధులు ఉపయోగిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని చిట్టమూరు మండలం కోగిలి, 22 ఇతర ఆవాసములకు 67 లక్షల రూపాయలు, గునపాటిపాలెం మరియు 22 ఇతర ఆవాసములకు 69 లక్షలు, ఓవర్ హెడ్ ట్యాంక్, బోర్ వెల్ కొరకు రూ.11.20లక్షలు మెట్టు, 4 ఇతర ఆవాసములకు రూ.37లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కోట మండలం గూడలి, ఇతర ఆవాసములకు రూ.84లక్షలు కోట, 16 ఇతర ఆవాసములకు 1 కోటి 8 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. చిల్లకూరు మండలం వరగలి గ్రామం కొరకు మోటార్, పైప్‌లైన్ కొరకు 20 లక్షలు వచ్చాయన్నారు. గూడూరు మండలం మిట్టాత్మకూరు, ఇతర ఆవాసములకు 85 లక్షల మంజూరైనట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ పరిధిలో ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు. కూటమి ప్రభు త్వం ఏర్పడిన కొద్ది నెలలోనే నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. నియోజకవర్గలోని హాస్టల్ మరమ్మత్తులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ



**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం మండల అభివృద్ధి అధికారి వేణు విద్యార్థిని విద్యార్థులకు కళ్ళ అద్దాలను అందించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకునేందుకు కంటి చూపు తక్కువగా ఉన్న వారికి ఈ కళ్ళజోళ్ళు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే మంచి విద్యను అభ్యసించగలరని ఇందులో ప్రధానంగా కంటి చూపు బాగా ఉండాలన్నది ప్రధానో ఉద్దేశం అన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లోని విద్యార్థులకు కంటిచూపుకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ అద్దాలను ఉచితంగా అందించే కార్యక్రమం చేపట్టిందని డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో అవసరమైన విద్యార్థులకు ప్రభుత్వంచే జారీ చేయబడిన ఈ కళ్ళ అద్దాలను ఈరోజు పంపిణీ చేస్తున్నామని విద్యార్థులు వీటిని భద్రంగా ఉంచుకొని విద్యను అభ్యసించాలని సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల విద్యాశాఖ అధికారులు రుక్మిణి, ప్రసాద్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గిరిరాజా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ఏడో వార్డు. అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన అన్నం పెంచలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని సహాయాన్ని తూపిలి శ్రీనివాసులు. బండి సాయి కృష్ణ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు.



## సేంద్రీయ కూరగాయల విక్రయం



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను మంగళవారం వెలుగు ఆఫీస్ ఆవరణంలో యూనిట్ ఇంచార్జ్ అరుణ స్టాల్‌ను ఏర్పాటు చేసి కూరగాయలు విక్రయించారు ఆమెమాట్లాడుతూ రసాయనక ఎరువులకు బదులుగా ఘన, ద్రవ జీవామృతంతో కూరగాయపంటలు పండించి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి గంగోజి, గంగులమ్మ పాల్గొన్నారు.

## శోకతప్త హృదయాలతో ఎండియు ఆపరేటర్ రామయ్య అంత్యక్రియలు

### పలువురు నాయకులు, అధికారులు నివాళులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** అజాతశత్రువు, అందరివాడు, చిట్టమూరు మండలం ఆరూరు, చిల్లమూరు ఎండియు ఆపరేటర్, మాజీ పత్రిక విలేఖరి ఎల్లశిరి గ్రామానికి చెందిన కమతం రామయ్య అంత్యక్రియలను మంగళవారం శోకతప్త హృదయాలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, అధికారులు, బంధువులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు కమతం రామయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎండియు ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిషోర్ కుమార్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉండి, భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. పలువురు అధికారులు, ఎండియు ఆపరేటర్లు, రేషన్ డీలర్లు, నాయకులు మృతుడుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. చిట్టమూరు, కోట, వాకాడు ఎండియు మండల అధ్యక్షులు బల్లి సుబ్రహ్మ ణ్యం, మీజూరు ఏడుకొండలు, దారా హరికృష్ణ, చిట్టమూరు రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుంపర్ల శిఖామణి, రమణారెడ్డి నాయకులు దాము, వెంకటేశ్వర్లలతోపాటు కుమార్ పలువురు ఎండియు ఆపరేటర్లు,రేషన్ డీలర్లు రామయ్య మృతికి సంతాపం తెలియజేసి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.





## ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన అవసరం

**- సోషల్ మీడియా క్రైమ్‌లపై అపమత్తంగా ఉండండి కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పిల్లలు, యువత, పెద్దలు ఇంటర్నెట్ వినియోగం పై అవగాహన పెంచుకుని దీని నుండి జరిగే అనర్థాల నుండి మనల్ని మనం కాపాడు కోవలసిన అవసరం కలదని, ఈ దిశగా ఉపాధ్యాయులు, ఎంఈఓలు అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పి మణికంఠ చందోలుతో కలసి సైబర్ క్రైమ్, మహిళలు మారియు ఆడ పిల్లల భద్రత సంబంధిత అంశాల పై డిఎస్పిలు, సైబర్ క్రైమ్, డిఈఓ, ఆర్ఐఓ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, ఎంఈఓలు అన్ని ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్‌లు, హై స్కూల్ హెచ్‌ఎంలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా  కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా కలదని, తద్వారా ఎక్కువ క్రైమ్‌లు పెరుగుతున్నాయని, దీని నుండి యువత, విద్యార్థులు, పిల్లలు, పెద్దలు అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాలాన్ని అవసరమైన మేరకు మాత్రమే వినియోగించుకునేలా అవగాహన పెంచుకుని దీని నుండి ఎదురయే సమస్యలను సైబర్ క్రైమ్‌ల నుండి మనల్ని మనం కాపాడుకోవడమే కాకుండా పిల్లలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే విషయంలో ఎంఈఓలు చొరవ చూపాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లు వారి పరిధిలోని విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన పెంచాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయని, పార్ట్ టైమ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని వాట్స్ అప్ గ్రూప్‌లో మెసేజ్‌లు పంపించడం ఇలా చాలా రకాలుగా సైబర్ నేరాలకు లోనవుతున్నారని, బ్యాంక్ లావాదీవెలపై ఓటిపి నేరాలు, క్యూఆర్ స్కాన్ ఉపయోగించి లావాదేవీల ద్వారా మోసాలు జరుగుతున్నాయన్నారు. బలమైన ఆర్థిక సైబర్ మోసాల యంత్రాంగాన్ని సృష్టించడంకు ఎస్ ఎంఎస్‌లు, టెలీ గ్రామ్ మేనేజింగ్, వాట్స్ అప్ మేనేజింగ్ వెబ్ సైటులు, మొబైలు యాప్‌లు చెల్లింపు గేట్‌వేలు, యూపిఐ, కంపెనీ లు బ్యాంక్ ఖాతాలు, మొదలైనవి ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కి లక్షల డబ్బులు పోగొట్టుకుని చివరకు ఆత్మహత్యల వరకు వెళుతున్నారని దీని నుండి బయట పడేందుకు యువత ప్రయత్నం చేసేలా ఉపాధ్యాయులు, అన్ని వర్గాల వారు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ లు అంటూ మోసాలు జరుగుతున్నాయని, ఇది ఎక్కువ ప్రచారంలో కలదని, దీనిని కూడా నమ్మవద్దని, ఎటువంటి ఇంటరాగేషన్ ఉన్నా ఫిజికల్ గా అధికారులు రావడం జరుగుతుందని, ఇటువంటి సమస్యలు ఎదురైన వారు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని, అవగాహన, అప్రమత్తతే ప్రధానమని తెలిపారు. ఈ అంశం పై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ క్రైమ్ నుండి కాపాడుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఎస్పి లు, సైబర్ క్రైమ్, డిఈఓ, ఆర్ఐఓ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, ఎం ఈ ఓ లు, ప్రిన్సిపల్ లు, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మా పేరు చెప్పి ప్రభుత్వ భూములు కబ్జా

**- ఇసుక, ఎర్ర మట్టి అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో రాజీవ్‌నగర్. శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట, ఏర్పేడు, తొట్టంబేడు. శ్రీకాళహస్తి పట్టణం శ్రీకాళహస్తి రూరల్ ప్రాంతాల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పేరుకాని. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పేరు చెప్పి భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జాలు. అవినీతి అక్రమాలు, ప్రభుత్వ అధికారులను దబాయించడం. ఇసుక. ఎర్రమట్టి అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని శ్రీకాళహస్తి  ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో సొంత పార్టీ నేతలైన, కూటమి నేతలైన ఉపేక్షించేది లేదు.. రాజీవ్ నగర్ పై ప్రభుత్వ రెవెన్యూ అధికారులు ప్ర త్యేక దృష్టి సారించాలి.. మరో విడతలో రాజీవ్ నగర్ తదితర ప్రాం తాల్లో భూములు ఆక్రమణలు. నిర్మాణాలపై సర్వే ఉంటుంది. కొంత మంది



మేము ఇన్చార్జిలు మని చెప్పుకొని. వారికి వారు శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతాలలో రెవెన్యూ అధికారులను. ఆ ప్రాంత ప్రజలను ఇబ్బందులు పెట్టి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఎవరైనా ఈ కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు స్వయంగా  మమ్మల్ని కలిసి సమస్యలు ఉంటే విన్నవించాలన్నారు. కొంత మంది ఎన్డీఏ నేతలు మాపేరు చెప్పి ప్రభుత్వ భూములు జెసిబిలతో చదును చేస్తున్నారు. ప్లాట్లు ఆక్రమిస్తు న్నారు. వారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## ఇది మహిళ సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే అమర్

**- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**
**- మహిళా గ్రూపులకు రూ.7.5 కోట్ల చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే**




**పలమనేరు, మేజర్‌న్యూస్:** మహిళా సంక్షేమ ప్రభుత్వమని, తెలుగు దేశ ప్రభుత్వ హయాంలోనే మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్దనున్న మహిళా సమాఖ్య భవనంలో మండలంలోని గ్రూపు సభ్యులకు మెగా రుణమేళా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సమైక్య సభ్యులకు రూ. 7.5 కోట్ల చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు ఎన్టీఆర్ మహిళలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చారని, అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా, దీపంలాంటి గొప్ప పథకాలను తీసుకొచ్చారన్నారు. నాడు చంద్రబాబు ఆలోచనతో పెట్టిన డ్వాక్రా గ్రూపులకు రుణాలనిచ్చేందుకు బ్యాంకులు నేడు క్యూ కడుతున్నాయని అందుకు మహిళలు బ్యాంకులకు కల్పించిన నమ్మకమే కారణమన్నారు. పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ప్రభుత్వం బ్యాంకులు అందిస్తున్న సహకారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ప్రతి ఇంటిలో ఒక మహిళా పారిశ్రామికవేత్తను చూడాలనేదే బాబు ధ్యేయంగా పెట్టుకున్నారని ఆ దిశగా మహిళలు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాదర్ భాషా, ఏపీఎం మొగిలీశ్వరయ్య, సీసీలు హరి, విజయ కుమారి, గురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్,నాయకులు జగదీష్ నాయుడు, వెంకట రత్నం,రామూర్తి నాయుడు, సెల్వ రాజ్, వెంకట ముని రెడ్డి, స్వతంత్ర బాబు, హరి, గిరి, శీనులతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు, భాస్కర్ యాదవ్, బి ఆర్ సి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ నిర్లక్ష్యం... ఇద్దరికి తీవ్ర గాయాలు



**వి.కోట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో కృష్ణాపురం పంచా యతీ మద్దిరాల గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కన నడిచి వెళుతున్న కూలీపై ఆటో దూసుకెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపైన నడిచి వెళ్తున్న ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యక్తిని గుద్ది రోడ్డు రోడ్డు ప్రక్కన పంట ఫలాలోకి దూసుకెల్లడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణి కులకు కూడా తీవ్ర గాయాలైన సంఘటన స్థలంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మద్దిరాళ్ళ గ్రామానికి చెందిన సురేష్ కృష్ణాపురం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి వి. కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఇద్దరినీ మెరుగైన వైద్యం కోసం కుప్పం పిఈఎస్‌కు తరలించినట్లు వైద్యులు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని ఆటోలకు సక్రమమైన రికార్డులు లేకపోవడం వలన ప్రమాదాలకు గురైన సమయంలో వ్యక్తులకు తీవ్రమైన గాయాలైన అదేవిధంగా మృతి చెందిన కనీసం ఆటోలకు ఇన్సూరెన్సో లేకపోవడం వలన మృతి చెందిన గాయపడిన వ్యక్తులు తీవ్రంగా నష్టపోతున్నారు వాళ్లు కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు చాలా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధించిన అధికారులు ప్రతి ఒక్క ఆటోను క్షుణంగా పరిశీలించి సక్రమమైన ఆటోలకు రికార్డులు ఉన్నాయా లేదా అదే విధంగా ఆటో నడిపే వ్యక్తికి లైసెన్స్ కలిగి ఉన్నాడా లేదా అధికారులు పరిశీలించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పైపులైను పగిలి వీధిలో పారుతున్న తాగునీరు!



**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని బీంగానపల్లి పంచాయతీ బాలాజీ కాలనీ లో గత కొన్ని రోజులుగాపైపులైను పగిలి వీధి మీద త్రాగునీరు ప్రవస్తుందని గ్రామస్తులు తెలిపారు పైపులైను పగిలి పోవడంతో త్రాగునీరు కలుషితమై ఆనిరే తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పండిత్ దీన్ దయాల్‌కు ఘన నివాళులు

**పుంగనూరు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రామ్ నగర్ కాలనీ నందు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శ్రీ పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయుల వారి వర్ధంతి సందర్భంగా పుంగనూరు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం జగదీశ్వర్ రాజు అడపా మల్లికా రాణి ,పెద్దమఠం బాబు ,నాన్న బాల కుమార్ బి నరసింహులు సి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .



## కాణిపాకం గణనాధుని హుండీ ఆదాయం లెక్కింపు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలోమంగళవారం ఉదయం లెక్కించగా 1,34,68,278 రూపాయలు ఆదాయం వచ్చినట్లుఆలయ ఈవో కె.పెంచల కిషోర్ తెలిపారు. అందులో బంగారు 44 గ్రాములు, వెండి ,1కిలో 5 గ్రాములు , ,గో సంరక్షణ హుండీ ద్వారా 45,694 రూపాయలు,ప్రచార రథం ద్వారా 5,318 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 45, 694 వేల రూపాయలు, యు ఎస్ ఏ 183 డాలర్లు, , యు ఎ ఇ 355 దీరామ్స్, ఇంగ్లాండ్ 70 పౌండ్స్, ఈ యురో25 ఈ యూరో, కెనడా 15, డాలర్లు, ఆస్ట్రేలియా 20, డాలర్స్ ఇ యురో , 15 ఇ యు రోవంటి ఆదాయం21 రోజులకు వచ్చినట్లు ఈవో కె పెంచల కిషోర్ వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓ లు రవీంద్ర బాబు,విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరి మాధవ రెడ్డి,పర్యవేక్షకులు , సి ఎఫ్ ఓ నాగేశ్వర్ రావు, ,కోదండపాణి, శ్రీధర్ బాబు,బాలరంగ స్వామి, హుండీ ఇన్ స్పెక్టర్,సుబ్రమణ్యం నాయుడు, సేవకులు, హోం కార్డ్స్,ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నార ని ఆలయ ఈవోకె.పెంచల కిషోర్ పేర్కొన్నారు.



## హిందూ ధర్మాన్ని భక్తులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : టీటీడీ అదనపు ఈఓ



**తిరుమల మేజర్ న్యూస్:** టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ద్వారా నేర్చుకున్న ప్రతి విషయాన్ని భక్తులు ప్రజల్లోకి తీసుకెళ్లి హిందూ ధర్మాన్ని విస్తరించాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించనున్న శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవ కార్యక్రమం ఆస్థాన మండపంలో మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.1979లో టీటీడీ ప్రారంభించిన దాస సాహిత్య ప్రాజెక్టు సంకల్పం పరిపూర్ణమై ప్రజల్లోకి వెళ్లిందని చెప్పారు. మెట్లోత్సవానికి విచ్చేసిన భక్తులు మరోసారి వచ్చేటప్పుడు తోటివారిని కూడా తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు.దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ ఒక్కసారి మెట్లోత్సవంలో పాల్గొంటే 108 సార్లు స్వామివారిని దర్శించుకున్న పుణ్యఫలం దక్కుతుందన్నారు. భక్తులందరూ మెట్లోత్సవం సందర్భంగా క్రమశిక్షణతో జాగ్రత్తలు పాటిస్తూ టీటీడీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త హయగ్రీవాచార్యులు, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటకకు చెందిన భజన మండలి సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు బ్రహ్మోత్సవాలకు రారండి...

### - కేంద్ర మంత్రులు, ఎంపీలకు ఎమ్మెల్యే బొజ్జల పిలుపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని మంగళవారం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులు. పార్లమెంటు సభ్యులను ఢిల్లీలో ఆహ్వానించడం జరిగింది. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావులను శ్రీ కాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు. గుడిమల్లం ఉత్సవాలకు హాజరావ్వాలని కోరారు. కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్. మనసుఖ్ మండేయియా. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ బాలయోగిని కలిసి శ్రీ కాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు. గుడిమల్ల బ్రహ్మోత్సవాలకు హాజరయ్యేందుకు అధికారిక ఆహ్వానం పత్రికలను అందించడం జరిగింది.



## వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోండి

### - ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి




**పలమనేరు, మేజర్ న్యూస్:** మండలంలో తాగునీటి సమస్య తలెత్తితే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి హెచ్చరించారు. పలమనేరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏ నిధులు ఉన్నా మొదటి ప్రాధాన్యత క్రమంలో తాగునీటి కోసం ఖర్చు చేసి నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలన్నారు. ఇక సీసీ రోడ్లు, అంగన్వాడి భవనాలు, అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం, చెక్ డ్యాంల్లు ఏర్పాటు, పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇక పెండింగ్ బిల్లుల పరిస్థితి, రెవిన్యూ సదస్సులలో గుర్తించిన సమస్యలు, మోడల్ స్కూళ్ళ ఏర్పాటుతో మూతపడనున్న పాఠశాలల వివరాలు, లోవోల్టేజి సమస్య ఉన్న గ్రామాలు, సబ్ స్టేషన్ లు అవసరం ఉన్న పంచాయతీల వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక సాంఘిక సంక్షేమ హాస్టళ్ళల్లో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. బాలికల హాస్టల్స్ వద్ద సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులకు క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఉన్నతాధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని చేరువ చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇన్బనాథన్, ఎంపీడీవో ఖాదర్ బాషాతో పాటు అన్ని శాఖల అధికారులు, మండల తెలుగు దేశం పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి, జగదీష్ నాయుడు, గణేష్, సెల్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై, బెంగళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్ట్ కు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం విడుదల: కలెక్టర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** చెన్నై, బెంగళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టు అబివృద్ధి కొరకు కొత్తపట్నం గ్రామ (కోట మండలం) తమ్మిన పట్నం (చిల్లకూరు మండలం) లో ప్రభుత్వ భూముల సాగులో ఉన్న రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట పరిహారం అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు చెన్నై, బెంగళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టు అబివృద్ధి కొరకు ప్రభుత్వ భూములు సాగులో ఉన్న రైతులకు నష్ట పరిహారం విడుదల పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టు వలన, మంచి పరిశ్రమ ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలో పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి జి ఓ ఎం ఎస్ నెం. 43 రూ.78,84,83,200 మంజూరు చేసినదని తెలిపారు. సంబంధిత తాసిల్దార్లు సాగులో ఉన్న భూములను సర్వే చేసి ఎలాంటి అవకతవకలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిర్ధారణ చేసుకున్న తర్వాతనే పరిహారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నెల్లూరు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, శివ కుమార్, కోట, చిల్లకూరు మండలాల తాసిల్దారులు సర్వేర్లు వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ భూ సర్వే పథకం అమలు

## పురోగతిపై ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి

### – మంచి పథకానికి వక్రభాష్యం చెప్పి కూటమి పార్టీలు లబ్ధిపొందాయి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు లోక్‌సభలో పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు సంబందించి భారత ప్రధాని నరేంద్ర మోదీ గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ప్రారంబించిన "భూ సర్వే" పథకం అయిన స్వామిత్వ పథకం అమలు పురోగతిపై కీలక ప్రశ్నలను లేవనెత్తారు. తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో స్వామిత్వ పథకం ప్రస్తుత స్థితి ఏంటి? ఈ పథకం అమలుకు ఎంత మొత్తం నిధులను కేటాయించారు, ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన గ్రామాలు మరియు లబ్ధిదారుల సంఖ్య ఎంత? ఆస్తి యజమానులకు ప్రాపర్టీ కార్డుల జారీకి తీసుకున్న చర్యలు ఏమిటి? గ్రామీణ ప్రజలు ఆస్తి హక్కులు, ఆర్థిక సేవలు, ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందేందుకు చేపట్టిన చర్యలు ఏమిటి అని తిరుపతి ఎంపీ ప్రశ్నించారు? ఈ ప్రశ్నకు పంచాయతీరాజ్ శాఖా మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తి హక్కులను అధికారికంగా గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని 2020 ఏప్రిల్ 24న ప్రారంభించిందని. ఈ పథకం ముఖ్య ఉద్దేశం డ్రోన్ సర్వే ద్వారా భూవివరాలను నమోదు చేసి ఆస్తిపత్రాలను జారీ చేయడం. తద్వారా ఆస్తి హక్కుల గుర్తింపు, బ్యాంకు రుణాలు పొందే అవకాశం, ఆస్తి వివాదాల తగ్గింపు, ప్రభుత్వ పథకాలలో చేరికకు సులభతరం వంటి ప్రయోజనాలు చేకూర్చేందు కోసంగా రూపొందించబడినధని తెలిపారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పథకం అమలు గురించి ఆయన వివరిస్తూ ఇప్పటివరకు 13,321 గ్రామాల్లో, తిరుపతి జిల్లాలో మాత్రమే 1,045 గ్రామాలలో డ్రోన్ సర్వే పూర్తయిందన్నారు. అలాగే ఆస్తిపత్రాల జారీ ఇంకా ప్రారంభం కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాట్ ఖరారు చేయాల్సి ఉందని తెలిపారు. 2025 మార్చి నాటికి డ్రోన్ సర్వే పూర్తి చేసి 2026 మార్చి నాటికి ఆస్తిపత్రాల జారీ పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది ఆయన తెలిపారు. తిరుపతి ఎంపీ డా. గురుమూర్తి స్పందన : గత ఐదేండ్లలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రజల ఆస్తి హక్కులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ భూసర్వే పథకం అమలు పథకం చేపట్టిందన్నారు. అయితే దానికి నాటి ప్రతిపక్షాలు వక్ర భాష్యం చెప్పి ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందాయని ఎంపీ విమర్శించారు. ఇప్పుడు అదే పథకాన్ని కొనసాగిస్తుందని దెప్పిపొడిచారు.

## అలిపిరిలో కల్తీ కుంకుమ పసుపు విక్రయాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు అలిపిరి ప్రాంతంలో మెట్ల ప్రాంతంలో కల్తీ పసుపు, కుంకుమ ఆహార పదార్థాల విక్రయం జరుగుతోందని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో జిల్లా ఆహార భద్రత కంట్రోలర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమానిత కల్తీ పసుపు, కుంకుమ విక్రయిస్తున్న వాటిని సీజ్ చేశారు. అలాగే వారికి అవగాహన కల్పించిన నేపథ్యంలో వీధి విక్రయదారులు బ్రాండెడ్ కుంకుమ పసుపు విక్రయిస్తున్న వాటిని కూడా తనిఖీ చేసిన జిల్లా ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ వెంకటేశ్వర్ రావు, ఫుడ్ సేఫ్టీ అధికారులు మద్దిలేటి, జగదీష్ తదితరులు.



## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా పోలీసు తనిఖీలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్పీ ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్‌లో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏటీఎం సెంటర్‌లో, నేరం జరిగే దానికి ఆస్కారమున ప్రదేశాల్లో కూడా తనిఖీలు చేపట్టారు. స్కూళ్లు, కాలేజీలకు దగ్గరగా ఉన్నటువంటి షాపుల్లో మత్తుకు సంబంధించిన పదార్థాలు ఏమైనా అమ్ముతున్నారని తనిఖీలు నిర్వహించడం జరిగింది. తిరుపతిలోని ఎస్ వి యూనివర్సిటీ కి, కాలేజీలకు దగ్గర్లోని షాపుల్లో కూడా తనిఖీలు నిర్వహించడం జరిగినది. పుత్తూరు సబ్ డివిజన్ లో పుత్తూరు సిఐ కే.వీ. యస్. నాయుడు ఆధ్వర్యంలో స్కూల్స్ కాలేజీ దగ్గర్లోని షాపుల్లో సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. నాగలాపురం పి.ఎస్, నారాయణవనం పిఎస్ వరదయ్యపాలెం పి ఎస్, కెవిబి. పురం పి.ఎస్,, సత్యవేడు పి.ఎస్ పరిధిలో స్కూలు కాలేజీ దగ్గర ఉన్న షాపుల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో నాయుడుపేట పి.ఎస్, సూళ్లూరుపేట ఎస్ ఐ బ్రహ్మనాయుడు, స్కూల్లో కాలేజీలకు దగ్గర గల షాపులు యందు తనిఖీలు నిర్వహించడం జరిగింది.శ్రీకాళహస్తి రూరల్ పుల్ల రెడ్డి కండ్రిగ నందు సిఐ ఓపెన్ బూజింగ్ గురించి, రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం, సైబర్ దొంగతనాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.



## స్వేచ్ఛ ఆంధ్ర. స్వేచ్ఛ దివస్‌పై అవగాహన



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పని వారికి తడి చెత్త. పొడి చెత్త ప్రమాదకరమని చెత్త సేకరణ భాగంగా సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలు తమ వంతుగా పురపాలక సంఘం పారిశుద్ధమైన వారికి తడి పొడి ప్రమాదకరమైన స్వచ్ఛ శ్రీ కాళహస్తికి సహకరించవలసిందిగా కోరారు.

## మునీంద్ర కుటుంబాన్ని పరామర్శించిన బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని వియ్యంపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ అటెండర్ మునీంద్ర మృతిచెందాడు. మంగళవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి రిషితరెడ్డి మునీంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి మునీంద్ర చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందించిన అధికారులు
## తాగునీటి చేతిబోర్లు మరమ్మతులు



**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉప్పురపల్లె పంచాయతీ ఊట్ల వారి పల్లె గ్రామంలో చాలా కాలంగా పని చేయకుండా వున్నటు వంటి మూడు మంచి నీటి చేతి బోరు పంపులపై వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన అధికార యంత్రాంగం. ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు మంగళవారం రోజున గ్రామంలోని మూడు మంచి నీటి చేతి బోరు పంపులకు మరమ్మతులు పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వం, అధికారులు సత్వరం స్పందించిన తీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రాగాలపల్లి పంచాయతీ అడవి నాత కుంట ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు నందు పిల్లలకు, ఉపాధ్యాయ బృందానికి అగ్ని ప్రమాదాలు వాటి నివారణ చర్యలు గురించి తెలుపుతూ ఏదైనా అగ్ని ప్రమాదాలు గానీ రోడ్డు యాక్సిడెంట్లు గానీ విపత్తులు గాని జరిగినప్పుడు అగ్నిమాపక శాఖ పుంగనూరు వారికి టెలిఫోన్ ద్వారా కింది నెంబర్లకు సంప్రదించాలన్నారు 08581253101 ,8500445101 కు సమాచారం తెలియజేసిన ఎడల వెంటనే స్పందించి ప్రజల ఆస్తులు ప్రాణాలను కాపాడే దానికి ఎల్లవేళలా సంసిద్ధంగా ఉన్నామన్నారు పిల్లలకు అగ్ని ,అగ్నిమాపక వాహనముతో వివిధ అగ్ని ప్రమాదాలపై ఆర్పి పద్ధతులు విన్యాసాల చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు టీచర్లు టి ఎన్ రమణ టి.వెంకటరమణ పాల్గొన్నారు.

## కత్తెరపల్లి సిఆర్సీ జాయింట్ సెక్రటరీగా దొరబాబు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం కత్తెర పల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీఆర్సీ జాయింట్ సెక్రటరీగా దొరబాబును ఎంపీపీ ఎస్ జాండ్లపేట, ఉపాధ్యాయులు ఎన్నికయ్యారు సిఆర్సిహెచ్ఎం. వాసుదేవరెడ్డి, సిఆర్సి మీనాక్షి సిఆర్సి స్కూల్ పరిధిలోని ఉపాధ్యాయుల సమక్షంలో ఏకవాక్య తీర్మానంగా నిర్ణయించడం జరిగినది. ఎన్నిక కాబడిన జాయింట్ సెక్రెటరీ దొరబాబు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

### భూపతిశ్వర ఆలయ ప్రాంగణంలో
## పిచ్చి మొక్కలు తొలగింపు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మఠం వద్ద శ్రీభూపతిశ్వర ఆలయ ప్రాంగణంలో విస్తారంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు.పిచ్చి మొక్కలతో ఆలయ ప్రాంగణం నిండిపోవడంతో కొందరు ముదిరాజ్ కులస్తులు సమాచారాన్ని మండల ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షుడు మురళి( చికెన్ చిన్న) దృష్టికి తీసుకెళ్లారు.దీంతో చికెన్ చిన్న వెంటనే స్పందించి మంగళవారం తమ సొంత నిధులతో జెసిబి వాహనం ద్వారా ఆలయ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించడంతో శ్రీభూపతేశ్వర ఆలయ ప్రాంగణం పూర్తిగా పరిశుభ్రత నెలకొంది.ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షులుగా మురళి బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగానే విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ,ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఆలయ ప్రాంగణాల్లో పిచ్చి మొక్కలు తొలగింపు వాటి పనులు చేపట్టి సేవా నిరతి చాటడం పట్ల స్థానిక ముదిరాజ్ సేవా సంఘం సభ్యులు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రక్తదానం చేయడం ద్వారా పునర్జీవం అందించవచ్చు

### - ఆర్టీసీ డిపిటిఓ నరసింహులు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రక్తదానం చేయడం పుణ్య కార్యమే కాకుండా,ఒక వ్యక్తికి పునర్జీవం అందించవచ్చని ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) జి.నరసింహులు అభిప్రాయపడ్డారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక తిరుపతి డిపో గ్యారేజ్ నందు స్థానిక రుయా ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో రక్త శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని యూత్ డిపోలో చెందిన డ్రైవర్లు కండక్టర్లు ఇతర సిబ్బంది 20 మంది వరకు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా డిపిటిఓ నరసింహులు మాట్లాడుతూ.. వాహన ప్రమాదాలు జరిగినప్పుడు సరైన సమయంలో రక్తం అందక, ఎంతోమంది మరణిస్తున్నారని అన్నారు.అలాంటి సందర్భంలో ప్రతి మనిషి మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు. ఒక ప్రాణాన్ని కాపాడడం అంటే..ఒక కుటుంబాన్ని కాపాడినట్లేనని అన్నారు.రక్తం యొక్క ఆవశ్యకత, అలాగే ప్రాణం విలువ గురించి సిబ్బందికి ఆయన వివరించారు.ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో రక్తాన్ని అందజేసి ఒక జీవితాన్ని నిలబెట్టాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేసిన సిబ్బందిని హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్,తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజి, సూపర్వైజర్లు,వివిధ సంఘాల ప్రతినిధులు, ఇతర సిబ్బంది,జిల్లాలోని వివిధ డిపోలకు చెందిన డ్రైవర్లు,కండక్టర్లు పాల్గొన్నారు.

## ఈనెల 15లోపు బృందావనాలను వినియోగంలోకి తీసుకురావాలి

### – సులూరుపేట డివిజనల్ పంచాయతీ అధికారి రవీంద్రబాబు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఫిబ్రవరి 15 లోపు వినియోగంలోకి తీసుకురావాలని సులూరుపేట డివిపిఓ రవీంద్రబాబు కోరారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డితో కలిసి వానెల్లూరు, పెద్దఈటిపాకం,చిన్నఈటిపాకం,సత్యవేడు తదితర ప్రాంతాల్లో బృందావనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డివిపిఓ రవీంద్రబాబు మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను మళ్లీ వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకున్నామన్నారు. తడిచెత్త,పొడిచెత్తను వేరు చేసి బృందావనాల ద్వారా సేంద్రియ ఎరువులను తయారు చేయాల్సి ఉందన్నారు.అయితే ఈ చెత్త సేకరణ, తరలింపుకు సంబంధించి పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ వేతనాలు 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా చెల్లించాలని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఇప్పటికే పనిచేయని గ్రీన్ అంబాసిడర్ల స్థానంలో కొత్త వారిని ఆయా పంచాయతీలు నియమించుకోవచ్చునన్నారు. అయితే నియమ నిబంధనలకు లోబడి 15వ ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేయాల్సి ఉందన్నారు.ఇందులో భాగంగా వేతనాల కోసం 30 నుంచి 50 శాతం, పారిశుద్ధ పనులకు 15 శాతం,తాగునీటికి మరో 15 శాతం ఖర్చు చేసే వెసులుబాటు ఉందన్నారు. దీంతోపాటు విద్యుత్ దీపాలకు 15 శాతం,ఇతర అవసరాలకు మరో 10 శాతం ఖర్చు చేయవచ్చును అన్నారు. ఈ నేపథ్యంలో చెత్తను తరలించే ట్రై సైకిళ్ళకు మరమ్మత్తు పనులు కూడా చేసుకోవచ్చు అన్నారు.అలాగే ఇంటి పన్ను మార్చి నెలాఖరు లోపు వసూలు చేసి 100 శాతం పూర్తి పూర్తి చేయాలన్నారు.



దీనిపై డిమాండ్ నోటీసు ఇవ్వడం, చెల్లింపులు అన్నీ కూడా ఆన్లైన్లోనే జరగాలన్నారు. అలాగే మండలంలో ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. దీంతోపాటు పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు చేసే పనులకు సంబంధించి పిఆర్ వన్ యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. చెరివి, మల్ల వారి పాలెంతూర్పు పడమర, ఆరూరు తదితర పంచాయతీల్లో బృందావనాలు నిర్మించడానికి అవసరమైన స్థలం కోసం రెవెన్యూ అధికారులకు ప్రతి పాదనలు పంపమన్నారు.ఈ కార్యక్ర మంలో సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్, జలజశ్రీ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి...

**పాలసముద్రం, మేజర్‌న్యూస్:** వాహనచోదకులు విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని పాలసముద్రం ఏఎస్ఐ రవి పేర్కొన్నారు. మంగళవారం పాలసముద్రం మండల పరిధిలోని పల్లిపట్టు షోలింగర్ రహదారి మార్గంలోని బలిజ కండిగ వద్ద నాకాబంది కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలకు ప్రతి ఒక్కరు కట్టుబడి విధిగా వాహనాలను నడపాలని వారికి సూచించారు. అలాగే లైసెన్సు లేని వాహన చోదకులకు అపరాధ రుసుములను వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలో సిఐ,ఎస్ఐ ల పర్యవేక్షణలో హెల్మెట్ వాడకముపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని రవి తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలలో ప్రాణాలను కాపాడుకోగలుగుతామని తెలిపారు. ప్రజలు హెల్మెట్ వాడకాన్ని తరచు వాడడం మాని నిత్యం వాహనాన్ని నడిపేటప్పుడు హెల్మెట్ను విధిగా వాడాలని పిలుపునిచ్చారు. యువత వేగాన్ని తగ్గించి వాహనాలను నడపాలని సంవత్సరాలు పూర్తికాని వారు వాహనాలను నడపరాదని అన్నారు. అలా నడిపిన నేరమని వారికి వాహనాలు ఇచ్చే వారిపై కూడా చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఏఎస్ఐ రవి పేర్కొన్నారు.





## ప్రతి రైతుకు నిర్దిష్ట సంఖ్య

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రం లోని ప్రతి రైతుకు ఒక నిర్దిష్టమైన సంఖ్య ఇవ్వాలని నిర్ణయించాయని పెద్దపంజాణి వ్యవసాయ అధికారి రాఖీభా తెలిపారు. రైతు విశిష్ట సంఖ్య కార్డు ఇవ్వడానికి ఆర్ఎస్కె సెంటర్ లోని గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకి రైతు డిజిటల్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనికోసం రైతులు ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కి లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని మీ యొక్క రైతు సేవా కేంద్రంలో ఉండే గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పొందవచ్చన్నారు.విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే పంటల బీమా,పీఎం కిసాన్ యోజన, పంటనష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ,వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు పథకాలకు అర్హత పొందలేరన్నారు. భూమి కలిగిన ప్రతి యొక్క రైతు తమ భూముల పరిధిలోకి వచ్చే రైతు సేవ కేంద్రానికి వెళ్లి అక్కడ ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించి తమ యొక్క ఆధార్, భూమి పాసుపుస్తకం, ఆధార్‌కి లింక్ అయినా ఫోన్ నెంబర్‌తో రైతు ఐడి క్రియేట్ చేసుకోవాలని ఆమె తెలిపారు. రైతులు నిర్లక్ష్యంగా వహించకుండా ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఈ ఐడి నెంబర్‌కి అనుసంధానం చేస్తారు కావున రైతులందరూ, తోటి రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి ఈ నెలాఖరులోపు తప్పకుండా తమ తమ ఐడిలు క్రియేట్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# అబాకస్‌లో రాణించిన ఎంజీఎం స్కూల్ విద్యార్థి

11సీటీఆర్07



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో జోనల్ లెవెల్ లో విశ్వం ఎడ్యుటెక్ ఏ స్కిల్ కరికులం కంపెనీ వారు నిర్వహించిన తిరుపతి జిల్లాలో వివిధ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులతో పోటీపడి స్టార్ జూనియర్స్ లెవెల్ వన్‌లో అబాకస్ లో పార్టిసిపేట్ చేసి ఫస్ట్ ర్యాంక్ ను ఎంజీఎం స్కూల్ విద్యార్థిని కే. హనీషా సాధించారు. మొదటి ర్యాంకు సాధించిన ఎంజీఎం స్కూల్ విద్యార్థిని హనీషా విజయవాడలో స్టేట్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్లో ఫిబ్రవరి 9వ తారీఖు జరిగిన స్టార్ జూనియర్స్ లెవెల్-1లో అర్హత సాధించి సర్టిఫికెట్ కప్ అందుకున్నారు. ఎంజీఎం స్కూల్ విద్యార్థి అబాకస్ లో స్టేట్ లెవెల్ రాణించి నందుకు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య విద్యార్థినీ అభినందించారు.

# రైతు క్షేత్రంలో సిబ్బంది కొరత భర్తీ చేయరా..

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న 13 రైతు క్షేత్రాలు ఉండగా, దాంట్లో కేవలం ఏడు మంది మాత్రమే పనిచేస్తున్నారని, సిబ్బంది లేకుండా ఇబ్బంది పడుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సిబ్బందిని భర్తీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు సేవ కేంద్రంలో జరుగుతున్నది, ఫిబ్రవరి 28 చివరి తేదీ, మనకు కేవలం ఏడుగురు మాత్రం సిబ్బంది ఉన్నారు, దయచేసి మీకు తెలిసిన వాళ్ళకి కూడా చెప్పి, రైతు సేవ కేంద్రాల్లో మీ ఆధార్, 1బి, ఆధార్ లింక్ అయిన మొబైల్ ను తీసుకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోండి, మీకు తెలిసిన రైతులు , బంధువులకు, వేరే ఊళ్ళల్లో ఉన్న రైతులు ద్వారా కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు, లేనిచో నెక్స్ట్ విడత పీఎం కిసాన్ నగదు పడదు, మండల వ్యవసాయ అధికారిణి, హేమలతలు పాల్గొన్నారు.

# కలిమి చేనులో పొలం పిలుస్తోంది



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిమిచేను గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వనిత ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో రైతులకు వ్యవసాయానికి సంబంధించిన సూచనలు సలహాలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతులు యొక్క రిజిస్ట్రేషన్ చేసిన వారికి 11 నెంబర్ల విశిష్ట సంఖ్యను పూర్తి చేసి రైతులకు ఇచ్చారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకము, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయినటువంటి ఫోన్ నెంబర్లు తీసుకువచ్చి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ పాత బకాయిలు వసువులు చేయండి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** విద్యుత్ సంస్థకు చెల్లించ వలసిన పాత బకాయిలను వసువులు చేయలని జీడీ నెల్లూరు విద్యుత్ శాఖ డిఈఈ శేషాద్రి రెడ్డి ఆదేశించారు. మంగళవారం పెనుమూరు విద్యుత్ కార్యాలయంలో ఏఈ తులసీ ప్రసాద్ అధ్యక్షతన అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులైన వ్యసాయం, గృహ వినియోగంలో అదనపు లోడు బకాయిలు దాదాపుగా రూ.50 లక్షలు ఉన్నదని ఈ బకాయిలను విద్యుత్ శాఖ సంబంధిత అధికారులు సిబ్బంది ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బకాయిలు వసువులు చేయలన్నారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయలని, సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని కోరారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోర్టు ప్రాంగణలో మందు బాబులు హల్చల్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రానికి ముగ్గ ద్వారా మిన్నటువంటి రేణిగుంట. మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైనటువంటి రేణిగుంట రైల్వే స్టేషన్ కి నిత్యం వేల సంఖ్యలో భక్తులు ప్రాంతంలో స్వామివారి దర్శనం కోసం వీరు టాక్సీ వాహనాల ద్వారా ప్రయాణికులు ప్రాణాలతో చెలగాట మాడుతున్న స్థానిక కొందరు టాక్సీ డ్రైవర్లు రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రైల్వే కోర్టు ప్రాంగణంలో మంగళవారం పట్టపగలే పూటుగా మద్యం తాగి మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రాంత రైల్వే ప్రాంగణం కావడంతో స్థానిక రైల్వే అధికారులు పర్యవేక్షణ కొరవడం వల్లే ఇలా మందు బాబులు ఆగడాలు ఈ కోర్టు ప్రాంతంలో పెట్రేగిపోతున్నయు. ఇకనైనా పోలీస్ శాఖ రైల్వే శాఖ అధికారులు తర్వాత తీసుకొని ఇక్కడ కొందరు మందుబాబులు చేసే ఆగడాలు అరికట్టాలను కొందరు టాక్సీ స్టాండ్ డ్రైవర్లు కోరుకుంటున్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

**శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు మంగళవారం శ్రీకాళహస్తి రూరల్ మండలం, పుల్లారెడ్డి కండ్రిగ గ్రామ పరిసరాలలో కాళీ ప్రదేశంలో మద్యం బాటిల్స్ ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా పారవేయడం జరిగింది. ఆ ప్రదేశంలో పారవేసిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్ధములను కాళీ మద్యం సీసాలను గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సేకరించి వాటిని అక్కడే కాల్చివేసి అక్కడ ఎవరు మద్యం తాగ కూడదు అనే ఒక హెచ్చరిక బోర్డును కూడా పెట్టారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి కండ్రిగ గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతి సెక్రటరీ, గ్రామ పెద్దలు రూరల్ ఇన్‌స్పెక్టర్ యం.రవి నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# నియోజకవర్గ సమస్యలపై జేసీ, సిఎండి లకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి

**- నెల్లూరులో ఎంఐజి లే అవుట్ ఏర్పాటుకు జేసీ కి వినతి**

**- విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయాలని సిఎండికి వినతి**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండలం వానెల్లూరు వద్ద తుడా పరిధిలో లే అవుట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్ కు ఎమ్మెల్యే చేరుకొని ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుడా పరిధిలోని ఈ లే అవుట్ ఏర్పాటు చేయడం వల్ల మధ్య తరగతి ఉద్యోగులకు, ప్రజలకు తక్కువ ధరకు ఇంటి ప్లాట్లు అందుతుందన్నారు. తన కోరికకు జేసీ సానుకూలంగా స్పందించారని, పరిశీలించి త్వరలో ఈ భూములు పంపిణీకి చర్యలు తీసుకుంటామని జేసీ శుభం బన్సల్ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. విద్యుత్ సబ్ స్టేషన్ లకు టెండర్లు పిలవండి సార్ అక్కడ నుండి జిల్లా ఎపిఎస్పీడీసీఎల్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని సత్యవేడు నియోజకవర్గంలో మంజూరైన నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లకు త్వరగా టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని సీఎండీ కే.సంతోష రావును కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందించి ఎమ్మెల్యే సమస్యను వివరించారు. ఇందుకు సిఎండి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు.

# స్టైఫండ్ పెంపుదల జీఓ వచ్చేంతవరకు సమ్మె విరమించేది లేదు: పశు వైద్య విద్యార్థులు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (SVVU), తిరుపతి పశు వైద్య విద్యార్థుల నిరవధిక సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరుకుంది. విద్యార్థుల నిరసన తారస్థాయికి చేరుకుంటూ, స్టైఫండ్ పెంపుదల కోసం పటిష్ఠంగా కొనసాగుతోంది రిలే నిరాహార దీక్షలో భాగంగా,పశు వైద్య విద్యార్థులు దీక్షకు కూర్చున్నారు. ఆందోళనలో భాగంగా, విద్యార్థులు ఒక పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, ఇతర వైద్య కోర్సుల విద్యార్థులకు అందించే స్టైఫండ్‌తో సమానంగా తమ స్టైఫండ్‌ను పెంచాలని ప్రధాన డిమాండ్‌గా పేర్కొన్నారు. గత 13 సంవత్సరాలుగా తమ స్టైఫండ్ పెరగలేదని, 2022లో జరిగిన 28 రోజుల నిరవధిక సమ్మె సందర్భంగా అప్పటి పశుసంవర్ధక శాఖ



మంత్రి సీదిరి అప్పలరాజు స్పందించి తక్షణమే పెంచుతామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటికీ పెంపు జరగలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ డీన్ డాక్టర్ వీరబ్రహ్మయ్య , రిజిస్టర్ డాక్టర్ శ్రీలత , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ చంగల్ రాయల్ , డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ శోభామణి అసోసియేటెడ్ డాక్టర్ జగపతి రామయ్య నిరవధిక సమ్మె జరుగుతున్న శిబిరానికి వచ్చి విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థులను తరగతులకు వెళ్ళమని నిరవధిక సమ్మెను విరిమింప చేసుకోమని సూచించారు కానీ విద్యార్థులు తమ స్టాఫ్ అండ్ ఇతర మెడికల్ విద్యార్థుల స్టైఫండ్ కు సమానంగా పెరిగేంతవరకు సమ్మెను పిరమింప చేసేది లేదని తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు అనేక మంచి పథకాలను తీసుకొచ్చిందని, వారి హక్కైన స్టైఫండ్ పెంపుదలపై కూడా న్యాయమైన నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావం విద్యార్థుల్లో ఉందని తెలిపారు. “మా డిమాండ్ పూర్తిగా మా హక్కును సాధించుకోవడమే. ఇది ప్రభుత్వ వ్యతిరేక పోరాటం కాదు. ఇతర వైద్య కోర్సుల విద్యార్థులకు స్టైఫండ్ పెంచినట్లే, మా స్టైఫండ్ పెంచినప్పుడే మా సమ్మెను విరమిస్తాము.” అని విద్యార్థులు స్పష్టం చేశారు.

## మార్చి 5 నుండి 9 వరకు ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ : జేఈఓ

తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 5 నుండి 9వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం చెప్పారు. శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జీర్ణోదరణ మరమ్మత్తు పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం జేఈవో అధికారులతో ఒంటిమిట్టలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుండి 8వ తేదీ వరకు “బాలాలయం” నిర్వహించినట్లు తెలిపారు. సకాలంలో ఆలయ పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని టిటిడి అధికారులను కోరారు. మార్చి 5 నుండి 9వ తేదీ వరకు ఆలయంలో మహా సంప్రోక్షణ నిర్వహించి, భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించనున్నట్లు తెలియజేశారు.

# హాస్టల్లో విద్యార్థులకు టవాల్స్ పంపిణీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో రకాలుగా అడుగులు వేస్తుంది. ఆరోగ్యం, విద్య వసతి సౌకర్యాల్లో ఎంతో తోడ్పడగా ముందుకు వెళుతుంది. ఇదే క్రమంలో భాగంగా పలమనేరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ కాలేజ్ వసతిగృహంలో పిల్లలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన వస్తువులను మంగళవారం కాలేజ్ హాస్టల్ వార్డెన్ రాజేష్ సమక్షంలో ఎ ఎస్ డబ్ల్యు హైమావతి చేతుల మీదుగా 74 మంది పిల్లలకు టవల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూ హై మావతి మాట్లాడుతూ.... పిల్లలకు ప్రభుత్వం అనేక విధాలుగా ఎన్నో సహకారాలు అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందని ఆమె తెలిపారు. ఇదే విషయంపై కాలేజ్ హాస్టల్ వార్డెన్ రాజేష్ మాట్లాడుతూ... తమ కాలేజ్ హాస్టల్లో 74 మంది పిల్లలు ఉన్నారని వారిని తన సొంత పిల్లలాగా భావిస్తూ అన్ని విధాల సహకారం అందించడం చాలా సంతోషదాయకమని ఎ ఎస్ డబ్ల్యూ హైమావతిచేతుల మీదుగా టవల్స్ అందించడం జరిగింది. పిల్లని ఉద్దేశించి మాట్లాడడం చాలా సంతోషమని ఆయన తెలిపారు.

# గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు చేసుకోవాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అర్హులైన గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గర్భవతులు ప్రతి నెల వైద్య, ఆరోగ్య పరీక్షలు చేసుకొని అంగన్వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని కోరారు. అలాగే గర్భవతులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని అన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని అన్నారు. ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని గర్భవతులు కాన్పుకు 108 వాహనం వినియోగించు కోవాలన్నారు. అలాగే 104 వాహనం గ్రామాల్లోకి వచ్చినప్పుడు డాక్టర్ దగ్గర గుండె పరీక్షలు చేయించుకోవాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ ప్రతి గర్భిని స్త్రీ నాలుగవ నెల మొదటి వారం లో వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి సూపర్వైజర్ పంకజ, ఎంఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిందు సేద్యంపై సత్ఫలితాలు

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** రైతులు బిందు సేద్యంతో సత్ఫలితాలు సాధించ వచ్చునని గుంటూరు జిల్లా సూక్ష్మ సేద్య అధికారి, తిరుపతి వారు తెలియజేశారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మండలంలోని శ్రీకృష్ణాపురంలో వసంత. కాళయ్య రైతులు పొలంలో సూక్ష్మ సేద్య పథకం ద్వారా రాయితీపై అందించిన వ్యవసాయ పరికరాల పని తీరును పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా డి. రమేష్, గుంటూరు వారు మాట్లాడుతూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు పొందవచ్చునని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మసేద్య ఇంజనీర్, సూక్ష్మసేద్య క్షేత్రస్థాయి సిబ్బంది. కంపెని ప్రతినిధులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పేరిట భారీ మోసం




(మొదటిపేజీ తరువాయి)

మునిగి తేలుతూ అంటీ ముట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.రేషన్ బియ్యం దందా ఆగడంలేదు. రూపం, చారులు మాత్రమే మారుతున్నాయి. ఆక్రమ వ్యాపారం అడ్డదారులు తొక్కుతోంది. లబ్ధిదారుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ వాటిని సన్నరకాలు విక్రయాలు చేస్తున్నారు. భిన్నంగా ఇకరేషన్ బియ్యాన్ని షాలిష్ చేసి సన్నబియ్యంలో మిక్స్ చేసి కొత్తరకమైన దందాను గుట్టుచప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. ఎక్కువ సార్లు పాలిష్ చేసి సన్నబియ్యంగా మార్చి రంగు సంచుల్లో నింపి విక్రయిస్తున్నారు. అయినా, పౌర సరఫరాలు, రెవెన్యూ, ఫుడ్ ఇన్స్పెక్టర్ శాఖలు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ముఖ్యంగా ఈ రకమైన తతంగం నాయుడుపేట పట్టణంలో అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. వినియోగదారుల నడ్డి విరిచి బహిరంగంగా దోచుకుంటున్నా పట్టించు కోవడం లేదు. అక్రమార్కులు ప్రజారోగ్యంతో ఆటలాడుతుంటే అధికారులు మూమూలుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది. దళారులు నేరుగా లబ్ధిదారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి మిల్లర్లకు ఎగుమతి చేస్తున్నారు. తాజాగా బియ్యం ధరలకు రెక్కలు రావడంతో రేషన్ బియ్యానికి ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. గతంతో కిలో రూ.15 చొప్పున కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం రూ.20చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అలా కొనుగోలు చేసిన బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి తిరిగి బహిరంగ మార్కెట్‌లో రక రకాల బ్రాండ్ల పేరుతోవిక్రయాలు చేస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియా పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయడంలో విఫలమవుతాండంతో అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఈ దుకాణాలు పై దాడులు చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## తిరుపతిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం :ఎమ్మెల్యే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిని టూరిజం హబ్‌గా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పరుస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి – ప్రయాగ్‌రాజ్ ప్యాకేజి టూర్ బస్సును మంగళ వారం ఉదయం అలిపిరి గరుడా సర్కిల్ వద్ద జెండా ఊపి ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసులు ప్రారంభిం చారు. మహాకుంభమేళ లో భక్తులు పుణ్యస్నానా లు ఆచరించే విధంగా




మంగళవారం, బుధవారంతో పాటు ఈనెల 18వ తేదీ పర్యాటక శాఖ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 144 ఏళ్ళకు ఒకసారి వచ్చే మహాకుంభమేళను ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేశారని ఆయన చెప్పారు. ప్రయాగ్ రాజ్ వెళ్ళేందుకు విమాన, రైలు సౌకర్యం ఉన్న భక్తులకు అందుబాటు ధరల్లో టూరిజం శాఖ బస్సు ప్యాకేజీలను ఏర్పాటు చేసిందన్నారు. తిరుపతిని టూరిజం హబ్‌గా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మహాకుంభ మేళలో 45కోట్ల మంది భక్తులు ఇప్పటి వరకు పుణ్యస్నానాలు ఆచరించారని టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. సామాన్య భక్తులకు మహాకుంభమేళలో పాల్గొనే అవకాశం తొమ్మిది రోజుల టూర్ ప్యాకేజిగా టూరిజం శాఖ కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం రీజనల్ డైరక్టర్ రమణ ప్రసాద్, డివిఎం శ్రీనివాసులు జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, యువ రాజ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగార్జునరావు, వెంకటేశ్, మునస్వామి, శివ పాల్గొన్నారు.

## మహాశక్తి ఓ బూటకం: కామిరెడ్డి

### ప్రజలను నమ్మించి మోసం చేసిన దగా కోరు సీఎం బాబు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల ప్రచారం లో భాగంగా మహాశక్తి పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడబిడ్డలకూ వరాల జల్లు కురిపిస్తున్నానని బహిరంగ సభలలో నోటికి తోచినట్లు ఆడబిడ్డల ను ఆదుకుంటామని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు1500 రూపాయలు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం,అందిస్తామని బూటకపు మాయమాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టి ఎన్నికలలో ఓట్లు వేపించుకొని నేడు దారు ణంగా ఆడబిడ్డలను మోసం చేసిన మోసకారి సీయం నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రశ్నించారు. వారు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ సూపర్ సిక్స్ పథకాలపై వాడవాడలా బహిరంగ సభలు నిర్వహించి ఓదరగొట్టి నేడు ఎన్నికల మేనిఫెస్టోని చెత్త బుట్టలో పారవేసి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేమని రోజుకో కొత్త నాటకానికి తెర లేపుతూ ప్రజలను నట్టేట ముంచిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. సీయం నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణి అధికార దాహంతో రాష్ట్రాన్ని దోచుకోవాలనే కుతూహలతో ఎన్నికల ముందు నోటికొచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తానని చెప్పి నేడు చేతులెత్తేసి అవినీతి అక్రమాలకు తెరలేపుతూ కూటమి ప్రభుత్వ నాయకులకు ఎంతవరకు సమంజసమని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచారం, పాదయాత్రలో భాగంగా అనేక సంక్షేమ పథకాలతో కూడిన మేనిఫెస్టోని విడుదల చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ లను 98% అమలు చేసిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని కొనియాడారు. రెండు న్నర ఏళ్ల పాటు కరోనా విలయ తాండవం చేసిన ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా చెప్పిన హామీలను చెప్పినట్లుగా అమలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేళ్లపాటు ప్రజా పరిపాలన సాగించిన నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇకనైనా నేటి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా అమలు చేస్తామని చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెప్పపై శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారి విహారం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలో ఉన్న గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ గోవిందరాజస్వామివారు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించారు. ఇందులో భాగం గా ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా గోవిందరాజస్వామివారు తెప్పపై ఏడు చుట్లు విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ ముని క్రిష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి, ప్రార్లమెంటు ప్రగతి కోసం శ్రమిస్తున్నా

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జవాబుదారీగా పనిచేస్తున్నా

### కేంద్ర మంత్రులను కలిసి విన్నపాలు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతో ఏపి అభివృద్ధి, చిత్తూరు పార్లమెంటు ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నా నన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, జవాబు దారీగా పనిచేస్తున్నానన్నారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాల కు హాజరైన ఆయన, ఓవైపు తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే, మరో వైపు రాష్ట్ర హక్కులు, ప్రయోజనాలను సాధించడం పై దృష్టి సారించారు. విభజన చట్టం హామీలను అమలు చేయా లని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి విన్నపాలు చేస్తున్నారు. ఇదే అంశాలకు సంబంధించి, తన వాణిని పార్లమెంటులో కూడా వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. మంగళవారం ఢిల్లీలో తన కర్తవ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమపై గురుతర బాధ్యతను పెట్టారని తెలిపారు. అందుకు అనుగుణంగా కూటమి ఎంపీలమైన తామంతా ఐక్యంగా పనిచేస్తున్నామన్నారు.

చిత్తూరు పార్లమెంటు నియో జకవర్గ అభివృద్ధి కూడా తనకు ముఖ్యమని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మరీ ముఖ్యంగా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారుల సమన్వయంతో పార్ల మెంటు ప్రగతికి పాటు పడుతున్నట్లు ఆయన తెలియజే శారు. వారు అందిస్తున్న తోడ్పాటు తనకు నూతనోత్సాహాన్ని ఇస్తుంద న్నారు. ఏపి అభ్యున్నతికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందన్నీ పార్లమెంటు సమావేశాల సందర్భంగా 2025-26 ఆర్థిక బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునరుజ్జీవనానికి చేసిన కెటాయింపులే దీనికి నిదర్శనం అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

